ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 15-09- 2026 | సంపుటి: 17, సంచిక: 164, నిజామాబాద్, పేజీలు: 8, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

ఉగ్రవాది మసూద్ అజార్‌ను పట్టిస్తే రూ.70 లక్షల రివార్డు

హైదరాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజాకలం ప్రతినిధి)

ఉగ్రవాదులకు నిధులు అందకుండా పాక్ తీసుకున్న చర్యలను సమీక్షించేందుకు ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) సిద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలో ఉగ్రవాదాన్ని కట్టడి చేసేందుకు పెద్ద కసరత్తు చేసుకున్నామని చెప్పుకునేందుకు పాక్ రంగంలోకి దిగింది. జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ అధినేత మసూద్ అజార్‌ను పట్టించిన వారికి ఇచ్చే రివార్డును 70 లక్షల రూపాయలకు (పాక్ కరెన్సీ) పెంచింది. ఈ సమీక్షలో పాక్ విఫలమైతే మళ్లీ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో చేరాల్సి ఉంటుంది. దీంతో, అంతర్జాతీయ సంస్థల నిధూ పెరిగి పాక్‌కు ఆర్థిక లావాదేవీలు జరపడం మరింత కష్టంగా మారుతుంది.


భారత్‌లో జరిగిన అనేక ఉగ్రదాడుల వెనుక పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ జైష్ ఉందన్న విషయం తెలిసిందే. పాక్ కేంద్రంగానే మసూద్ అజార్ తన కార్యకలాపాలను సాగిస్తుంటాడు. కానీ, అతడు తమ దేశంలో లేడని పాక్ ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తుంటుంది. ఇక ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బహావల్‌పూర్‌లోని ఓ జైషే మహ్మద్ కేంద్రంపై భారత్ దాడి కూడా చేసింది. పాక్ జాతీయ దర్యాప్తు సంస్థ రూపొందించిన టాప్ ఉగ్రవాదుల జాబితాలో మసూద్ పేరును చేర్చారు. మసూద్ అజార్‌ను ఐక్యరాజ్య సమితి కూడా గ్లోబల్ టెర్రరిస్టుగా ప్రకటించింది.



భారత్‌లో 2001లో జరిగిన పార్లమెంటు దాడి, 2008 నాటి ముంబై దాడులు, 2016 పఠాన్ కోట్ ఎయిర్‌బేస్‌పై దాడి, 2019 నాటి పుల్వామా బాంబు దాడి ఘటనల్లో జైష్ హస్తం ఉందని భారత వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి. గతేడాది ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో కూడా మసూద్ పేరు తెరపైకి వచ్చింది. 1995లోనే భారత్ మసూద్‌ను అరెస్టు చేసింది. అయితే, 1999లో విమానం హైజాక్ నేపథ్యంలో ప్రయాణికులను కాపాడుకునేందుకు మసూద్‌ను భారత్ విడిచిపెట్టాల్సి వచ్చింది.

నేపాల్‌కు రోజుకు 18 గంటల పాటు భారత్ నుంచి విద్యుత్

ఢిల్లీ, సెప్టెంబర్ 14: ఇటీవల వచ్చిన తీవ్రమైన వరదల వల్ల నేపాల్‌లోని జలవిద్యుత్ ప్రాజెక్టులు భారీగా దెబ్బతినడంతో ఆ దేశంలో తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడింది. ఈ సంక్షోభ సమయంలో పొరుగున ఉన్న నేపాల్‌ను ఆదుకోవడానికి భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ కి రోజుకు 18 గంటల పాటు (అర్ధరాత్రి 00:00 గంటల నుంచి సాయంత్రం 18:00 గంటల వరకు) విద్యుత్‌ను ఎగుమతి చేసేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారిక అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయం 2026 సెప్టెంబర్ 13 నుంచి 2026 డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటుంది. ముజఫ్ఫర్‌పూర్ – ధాల్కేబార్ డబుల్ సర్క్యూట్ లైన్ ద్వారా గరిష్ఠంగా 600 మెగావాట్లు, తనాక్‌పూర్ – మహేంద్రనగర్ సింగిల్ సర్క్యూట్ లైన్ ద్వారా 54 మెగావాట్ల వరకు విద్యుత్‌ను భారత్ ఎగుమతి చేయనుంది. 2027 జనవరి నుంచి ఎంత పరిమాణంలో విద్యుత్‌ను అందించాలనే దానిపై 2026 డిసెంబర్‌లో సమీక్ష నిర్వహించనున్నారు.



ద్వైపాక్షిక ఇంధన భాగస్వామ్యానికి బలం

ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్ విద్యుత్ అవసరాలను తీర్చడం వల్ల రెండు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ దౌత్య, ఇంధన సహకారం మరింత బలపడుతుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో తెలిపింది. కష్టకాలంలో పొరుగు దేశాలకు అండగా నిలబడే భారత దౌత్య విధానానికి ఇది మరొక నిదర్శనంగా నిలిచింది.


వినాయక చవితి వేడుకల్లో విషాదం.. గుండెపోటుతో పూజారి మృతి

నల్లగొండ, సెప్టెంబర్ 14: జిల్లాలో వినాయక చవితి వేడుకల్లో విషాద ఘటన ఘటన చోటుచేసుకుంది. తిరుమలగిరి సాగర్ మండలం చింతపాలెం గ్రామంలో గణేష్ మండపంలో పూజలు నిర్వహిస్తుండగా పూజారి దత్తు (65) గుండెపోటుకు గురై కుప్పకూలిపోయారు. వెంటనే అక్కడున్న వారు ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు.

అయితే మార్గమధ్యంలోనే దత్తు మృతి చెందారు. దీంతో గ్రామంలోవిషాదం నెలకొంది. ఇదిలా ఉండగా.. గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరు ఉద్రిక్తతకు దారితీసినట్లు తెలుస్తోంది. తమ మండపంలోనే తొలిపూజ నిర్వహించాలని ఇరు వర్గాలు పట్టుబట్టడంతో పాటూ పూజారి దత్తుతో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. పరిస్థితి తీవ్రతరం కాకుండా గ్రామంలోని పెద్ద మనుషులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు సర్దిచెప్పారు. అనంతరం పరిస్థితి సద్దుమణగడంతో దత్తు ఓ గణేష్ మండపం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు.

అలయ్-బలయ్‌కు చంద్రబాబు నాయుడికి ఆహ్వానం

అక్టోబర్ 22న హైదరాబాద్‌లో నిర్వహణ



హైదరాబాద్, సెప్టెంబరు 14 (ప్రజాకలం ప్రతినిధి): మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 22న హైదరాబాద్‌లో నిర్వహించనున్న అలయ్-బలయ్--2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని చంద్రబాబు నాయుడిని ఆహ్వానించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అలయ్-బలయ్ ప్రతీకగా నిలుస్తోందని దత్తాత్రేయ వివరించారు. వివిధ రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన ప్రజల మధ్య స్నేహం, సోదరభావం, ఐక్యతను పెంపొందించే వేదికగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. దత్తాత్రేయ అందించిన ఆహ్వానాన్ని చంద్రబాబు నాయుడు సాదరంగా స్వీకరించారు. అక్టోబర్ 22న జరిగే అలయ్-బలయ్ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య సత్సంబంధాల బలోపేతం, తెలుగు ప్రజల ఐక్యత, పరస్పర సహకారం తదితర అంశాలపై ఇరువురు నేతలు ఆత్మీయంగా చర్చించారు.

రాహుల్ ప్రధాని కావాలని గణేశున్ని కోరుకున్నా వి. హనుమంతరావు

హైదరాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజాకలం ప్రతినిధి)

రాహుల్ గాంధీ ప్రధాని కావాలని గణనాథున్ని కోరుకున్నట్లు ప్రభుత్వ సలహాదారుడు వి. హనుమంతరావు తెలిపారు. ఈ మేరకు తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రావాలని, వారిని నిరుద్యోగపు విషవలయం నుంచి బయటపడేయాలని వినాయకుడిని ప్రార్థించినట్లు హనుమంతరావు తెలిపారు. అనంతరం కులగణన, రిజర్వేషన్లపై హనుమంతరావు స్పందించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జనగణనలో బీసీల ఊసే లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలకు కూడా అన్యాయం జరుగుతోందని, బీసీల గణనను చేపట్టాలని రాహుల్ డిమాండ్ చేసినా.. ప్రధాని మోదీ పెడచెవిన పెడుతున్నారన్నారు. బీసీల గణన చేపడితే రాహుల్ గాంధీకి ప్రయోజనం చేకూరుతుందని మోదీ భయపడుతున్నారని ఆయన ఆరోపించారు.

దేశంలోనే ప్రథమంగా కులగణన చేపట్టి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో స్థానం సంపాదించారని హనుమంతరావు అన్నారు. అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేపడతామని క్యాబినెట్‌లో రేవంత్ తీర్మానం చేశారని.. అన్నట్లుగానే బీసీల సంఖ్యను గణించి.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించారని ఆయన కొనియాడారు. అన్ని జిల్లాలు తిరిగి అవగాహన కల్పిస్తాం: ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ ముఖుల్ యాదవ్

సెన్సెస్‌లో బీసీల పేరు లేకపోవడం అన్యాయమని ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ ముఖుల్ యాదవ్ అన్నారు. జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చే వరకూ పోరాటం చేస్తామన్నారు. వంద రోజుల పాటు ప్రతి జిల్లా తిరుగుతూ.. ఓబీసీలకు జరుగుతున్న అన్యాయంపై అవగాహన కల్పిస్తామని ముఖుల్ పేర్కొన్నారు. కాగా.. 1948లో జాతీయ జెండా ఎగరవేసిశారని వల్లాలలో 10 మంది యువకులను నిజాం పోలీసులు కాల్చి చంపారని ఆయన చెప్పారు. ఈ నెల 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వల్లాల గ్రామంలో అమరవీరుల విగ్రహాలు ప్రారంభిస్తామని ముఖుల్ యాదవ్ వెల్లడించారు.



హైదరాబాద్‌లో రౌడీ షీటర్ అరెస్ట్.. దేశీయ పిస్టల్ స్వాధీనం

హైదరాబాద్, సెప్టెంబర్ 14: నగరంలోని గుడిమల్కాపూర్‌లో కంట్రీ మేడ్ పిస్టల్‌తో తిరుగుతున్న రౌడీషీటర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కమిషనర్ టాస్క్‌ఫోర్స్ గోల్కొండ జోన్, గుడిమల్కాపూర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో సయ్యద్ అబిద్ హుస్సేన్ అలియాస్ అలీ భాయ్ అలియాస్ అలీ డాన్ (55)తో పాటు మహమ్మద్ అంజద్ (31)ను అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు సాహిల్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక దేశీయ పిస్టల్, మ్యాగజైన్, 6 లైవ్ రౌండ్లతో పాటు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అబిద్ హుస్సేన్‌పై గతంలో హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, బెదిరింపులు, వసూళ్లు, ఆర్మ్స్ యాక్ట్ తదితర కేసులు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. పోలీసుల దర్యాప్తులో అబిద్ హుస్సేన్‌కు జహీరాబాద్‌లో రౌడీషీట్ ఉన్నట్లు గుర్తించారు. పరారీలో ఉన్న సాహిల్ నుంచి రూ. 45 వేలకుపైగా చెల్లించి పిస్టల్ కొనుగోలు చేసినట్లు.. అనంతరం దానిని అంజద్ వద్ద భద్రపరిచినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆర్మ్స్ యాక్ట్‌లోని సెక్షన్లు 25(1-B)(a), 29 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

కలం కౌంటర్



ఆకాశంలో అద్భుతం

చంద్రుడిని తాకినట్లుగా మెరిసిన నక్షత్రం!



తానూర్,సెప్టెంబర్ 14(ప్రజా కలం):
మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం వేళ ఒక వింతైన, అద్భుత దృశ్యం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. నింగిలో నిండు చంద్రుడిని సరిగ్గా తాకుతున్నట్లుగా ఒక ప్రకాశవంతమైన నక్షత్రం కనిపిస్తూ కంటికి విందు చేసింది. ఈ అరుదైన దృశ్యాన్ని 'ప్రజా కలం' విలేకరి షకీల్ తన కెమెరాలో బంధించారు.







టిఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బాలాజీ రావు

పెద్దపల్లి: సెప్టెంబర్ 14:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)
తెలంగాణ రక్షణ సేన రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధినేత్రి కవిత సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ ఆవిర్భావ సమయం నుంచీ కవిత కార్యాలయ వ్యవహారాలను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ వస్తున్న బాలాజీ రావు సేవలకు గుర్తింపుగా ఈ కీలక బాధ్యతలను అప్పగించారు.తమపై నమ్మకంతో పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన అధినేత్రి కవితకు బాలాజీ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆశింబిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,రైతు సమస్యల పరిష్కారానికి,వారి సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా బాలాజీ రావు స్పష్టం చేశారు.బాలాజీ రావుకు రాష్ట్రస్థాయి కీలక పదవి దక్కడం పట్ల పెద్దపల్లి జిల్లాలోని టీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.ఆయన నియామకం పార్టీ బలోపేతానికి,రైతు విభాగం క్రియాశీలక పాత్రకు మరింత తోడ్పడుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు.

కమీషనరేట్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

-ప్రజలకు,సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన సీపీ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి:సెప్టెంబర్ 14 :(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)
రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఇతర ఉన్నతాధికారు లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలను స్వీకరించారు.అనంతరం కమీషనరేట్ పరిధిలోని ప్రజలకు,పోలీస్ అధికారులకు, సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగి, సుఖసంతోషాలు విలసిల్లాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు.

జిల్లా ప్రజల మధ్య ఉన్న సోదరభావం,ఐక్యత అభినందనీయమని కొనియాడారు. ఉత్సవ మండపాల నిర్వాహకులు,యువత పోలీస్ శాఖ సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ తగిన జాగ్రత్తలతో వేడుకలు నిర్వహిస్తున్నారని సీపీ సంతృప్తి వ్యక్తం చేశారు.నిమజ్జనం పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పోలీస్ శాఖకు సహకరించాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులే కుండా నవరాత్రి ఉత్సవాలను, నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె.శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ఆర్ఐలు మల్లేశం,శేఖర్, రమేష్, వివిధ విభాగాల ఎస్ఐలు, ఆర్ఎస్ఐ లతో పాటు పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్,ఉపాధ్యక్షుడు తిరుపతి,సంఘ ప్రతినిధులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యపై తక్షణ చర్యలు

-మురుగు నీటి దిగ్బంధం నుండి ఉపశమనం

పెద్దపల్లి:సెప్టెంబర్ 14:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)
రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పెద్దపల్లి పట్టణంలోని 31వ వార్డు జెండా ప్రాంతంలో డ్రైనేజీ వ్యర్థాలతో నిండిపోయి డాక్టర్ పురుషోత్తం గల్లీలో వర్షపు నీరు రోడ్డుపైకి చేరింది. దీంతో స్థానిక కౌన్సిలర్



మంధని నర్సింగ్ సమస్యను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన చైర్మన్ యుద్ధప్రాతిపదికన జేసీబీ,మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందిని రంగంలోకి దించి 20 నిమిషాల్లో డ్రైనేజీలోని వ్యర్థాలను తొలగించి నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జెండా నుంచి పెద్ద మసీదు వరకు రోడ్డు వెడల్పు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, పనుల కారణంగా ప్రజలు,వ్యాపారులు కొంత ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున సహకరించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు రోడ్డు వెడల్పు పనులకు సహకరిస్తున్న వ్యాపారులకు మున్సిపల్ కౌన్సిల్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.సమస్యపై వెంటనే స్పందించిన చైర్మన్,కౌన్సిలర్‌కు 31వ వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్,అస్లాం,శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు,జవాన్ మోహన్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

-ఆధ్యాత్మిక శోభతో మార్మోగిన వీధులు



పెద్దపల్లి:సెప్టెంబర్ 14:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)
పెద్దపల్లి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలు,భక్తజనుల ఉత్సాహ వరిమళాల నడుమ అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రధాన కూడళ్లు,కాలనీలు,వీధులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాలు,భక్త మండళ్ల ఆధ్వర్యంలో వర్ణరంజిత విద్యుద్దీపాలు,రంగురంగుల సహజ సిద్ధమైన పుష్ప అలంకరణలతో అత్యంత ఆకర్షణీయంగా గణనాథుని మండపాలను తీర్చిదిద్దారు.వేద పండితుల మంత్రోచ్ఛారణలు,మంగళవాయిద్యాల దివ్య స్వనాల మధ్య విఘ్నేశ్వరుడి విగ్రహాలను ప్రతిష్ఠించి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి ఉత్సవాలకు ఘనంగా శ్రీకారం చుట్టారు.ఉదయం నుంచే పంబ రేపిన ఆధ్యాత్మిక ఉత్సాహంతో భక్తులు కుటుంబసమేతంగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకోగా,వలుచోట్ల భక్తజన సముదాయానికి తీర్థప్రసాదాలు విరివిగా పంపిణీ చేశారు.గ్రామాల్లోనూ యువత, భక్తులు గణపతి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఉత్సవ మండళ్లలో కొలువుదీర్చడంతో ఊరూవాడా గణపతి బొప్పా మోరియా నామస్మరణలతో మార్మోగింది.ఈ నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు,భజన కార్యక్రమాలు,ఆధ్యాత్మిక-సాంస్కృతిక వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు సకల ఏర్పాట్లు పూర్తి చేయగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తులకు తాగునీరు,నిరంతర విద్యుత్, పారిశుద్ధ్య వసతుల్లో అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులు పగడ్బందీ చర్యలు చేపట్టడంతో పెద్దపల్లి ప్రాంతమంతా కన్నులపండువగా మారిన పండుగ వాతావరణం నెలకొంది.

టీఆర్‌పీ కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాసిపేట ఉదయ్

పెద్దపల్లి:సెప్టెంబర్ 14 (ప్రజాకలం జిల్లాప్రతినిధి)
తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత,ఎమ్మెల్సీ



తీన్మార్ మల్లన్న,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీకుమార్,కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలుపడంతో పాటు వినాయక చవితి శుభాకాంక్షలు అందజేశారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపిన ఉదయ్ కుమార్,రాష్ట్రంలోని సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులకు అండగా నిలిచి చట్టబద్ధమైన వేతనాలు,భద్రత కల్పించేలా పోరాటాలు నిర్వహిస్తామని,ఫ్యాక్టరీలు,పరిశ్రమలు, గనుల కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రమాదాల బారినపడే కార్మిక కుటుంబాలకు ఆర్థిక, చట్టపరమైన సాయం అందేలా చూస్తూ, రాష్ట్రవ్యాప్తంగా కార్మిక విభాగాన్ని పటిష్టం చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంపుల్లి శివదాస్,ఎర్రం సంజీవ్,అడ్లూరి గంగారం, గుంటి ఆంజనేయులు,ముత్తునూరి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయకులను అందించిన సర్పంచ్

గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 14 ప్రజా కలం
జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం పరిధిలోని చిన్నపాడు గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గ్రామ సర్పంచ్ భూపాణి సవరన్న మట్టి వినాయక విగ్రహాలను గ్రామ ప్రజలకు అందించారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో, సర్పంచ్ సొంత ఖర్చులతో మట్టి వినాయకులను గ్రామానికి అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూపాణి సవరన్న మాట్లాడుతూ.. మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రోత్సహించి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్న సవరన్న, వార్డు సభ్యులు ఎస్.కే. నాగన్న, ఎనుగల్ నాగన్న, మాజీ ఎంపీటీసీ హనుమంతు, కాంగ్రెస్ పార్టీ సలహాదారు కే. ప్రహ్లాద్, గ్రామ పెద్దలు హుజూర్ తదితరులు పాల్గొన్నారు.



వినాయకుడి సేవలో బాసు శ్యామల హనుమంతు నాయుడు

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా కలం):
గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్లెర గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా బాసు శ్యామల హనుమంతు నాయుడు మాట్లాడుతూ వినాయక చవితి భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో గణపతి ఉత్సవాలను ఐక్యతతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని కోరారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు బాసు శ్యామల హనుమంతు నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జగన్ కుటుంబాన్ని పరామర్శ

-మానవత్వం చాటుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
-కుటుంబానికి 50 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం
-భార్యకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చిన మంత్రి



ఎండపల్లి, సెప్టెంబర్ 14 : (ప్రజా కలం ప్రతినిధి)
మండలంలోని గుల్లకోట గ్రామంలో ఇటీవల ఊరి వేసికొని ఆత్మహత్య చేసుకున్న ఎండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ కుటుంబాన్ని పరామర్శించి 50,000 రూపాయలను వారి కుటుంబానికి ఇచ్చిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమారు పార్టీ ఏదైనా ప్రతిపక్షం లో వున్న మానవత్వం మానవత్వం చాటుకున్న మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అని గ్రామస్తులు ప్రశంసించారు. జగన్ భార్య కు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు, పిల్లలకు కూడా ఏ ఇబ్బంది వచ్చిన నేను ఆదుకుంటానని హామీ ఇచ్చారు బీఆర్ఎస్ పార్టీ కోసం అప్పులు చేసి ఆత్మ హత్య చేసుకున్న జగన్ కుటుంబానికి ఆ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కనీసం వారి కుటుంబానికి ఆర్థిక సహా యం కాని కనీసం వారి కుటుంబానికి భరోసా కూడా ఇవ్వలేదని కొంతమంది గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని ఆ దేవుణ్ణి కోరుకుం టున్నా నని అన్నారు వారు భౌతి కంగా మన మధ్య లో లేకపోవడం తీరనిలోటు అని అన్నారు, మంత్రి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ కోసం అప్పులు చేసి ఆత్మహత్య చేసుకున్న జగన్ కుటుంబం కోసం ఆర్.ఎం.పి లు, సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతి నిధులు, గ్రామ ప్రజలు అందరు చందాలు పోగు చేసి ఇవ్వనున్నారు. పార్టీ తో సంబంధం లేకుండా ప్రతి పక్షం లో వున్న కూడా మానవత్వం తో జగన్ కుటుంబాన్ని ఆదుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గ్రామస్తులు ప్రశంసించారు ఈ కార్య క్రమం లో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ ద్యావా మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ అరిగేలా జయవ్వ, రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులే మేలు

ఉచిత మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్

గజ్వేల్:14 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

పర్యావరణ పరిరక్షణలో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 15వ వార్డులో సోమవారం ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా



కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ మాట్లాడు తూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణంతో పాటు జలవన రులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రకృతిని కాపాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతోనే మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ పర్యావరణహితంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు,యువకులు,మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రుద్రారం గణేష్ గడ్డలో కొబ్బరికాయల దందా!..

-రూ.40 కాయ రూ.50కి..

అధికారుల ఆదేశాలు బేఖాతర్!..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 14 (ప్రజా కలం) ప్రతినిధి

రుద్రారం గణేష్ గడ్డ పుణ్యక్షేత్రంలో వినాయక చవితి వేళ భక్తుల నుంచి కొబ్బరికాయల పేరుతో అధిక ధరలు వసూలు చేస్తున్న వ్యాపారుల



తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ అధికారులు ధరలు పెంచవద్దని, నాణ్యమైన కొబ్బరికాయలే విక్రయించాలని ఆదేశించినా వ్యాపారులు పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. రూ.40 విలువైన కొబ్బరికాయను రూ.50కి విక్రయించడంతో పాటు నాసిరకం, కుళ్లిన కాయలను అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల హెచ్చరికలు క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఆదేశాలు బేఖాతర్..వసూళ్లు యథేచ్ఛ ధరల నియంత్రణపై అధికారులు ఆదేశాలు జారీ చేసినా పర్యవేక్షణ కొరవడటంతో దందా కొనసాగుతోందని భక్తులు ఆరోపిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుని, అధిక ధరల వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు..



బీరంగూడలో.. గణనాథుడి వైభవం

- 27 ఏళ్లుగా..ఘనంగా గణేశ ఉత్సవాలు..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 14(ప్రజా కలం) ప్రతినిధి

బీరంగూడ గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి.గ్రామ సమీపంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు నందారం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి వేదమంత్రోచ్ఛారణల నడుమ తొలి పూజ నిర్వహించారు.



గత 27 ఏళ్లుగా తమ కుటుంబం ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయని నందారం నరసింహ గౌడ్ తెలిపారు. చిన్నగా ప్రారంభమైన ఉత్సవాలు భక్తుల ఆదరణతో వైభవంగా మారడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు,మౌలిక వసతులు కల్పించినట్లు నందారం కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో నందారం కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు..



బీసీ గర్జనకు కాంగ్రెస్ సమరశంఖం

డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా కలం):

జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బీసీ గర్జన సభను విజయవంతం చేసేందుకు డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాచరణ సమావేశం నిర్వహించారు. గద్వాల డీసీసీ ప్రజా బంగ్లాలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో సభ ఏర్పాట్లు, జన సమీకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమాన అవకాశాలు అందించాలనే ఉద్దేశంతో ఏఐసీసీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమానికి బీసీ గర్జన సభలు నాంది పలుకుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు.

దేశవ్యాప్తంగా బీసీలకు న్యాయం జరిగేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల కోసం జరిగే ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బీసీ వర్గాల ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చించి వారి సూచనలు, సలహాలను రాజీవ్ రెడ్డి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ అందరికీ ఉపయోగపడుతుంది: కూన

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

గాజులరామారం సర్కిల్ పరిధి మహదేవపురం డివిజన్‌లో ఎల్ఎంచీ= ఎంపైర్‌లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను అతిథిగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ హాజరై సోమవారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించిన పగిడి అంజిరెడ్డికి, వారి కుమారులు కృష్ణారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకమ్యూనిటీ హాల్ నిర్మాణం కాలనీలో ఐక్యతకు, సామాజిక సమైక్యతకు మంచి నిదర్శనమని పేర్కొన్నారు.

కాలనీ ప్రజలకు వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుంది. అనంతర కాలనీ వాసులు శ్రీశైలంగౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో అంజి రెడ్డి, కృష్ణరెడ్డి, కూన రాఘవేందర్ గౌడ్, కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ చారి సభ్యులు దేవి ప్రసాద్, నరేష్, గిరీష్ కుమార్, అఖిల్, శ్రీధర్, ఉమామహేశ్వర్, శరత్ రెడ్డి, శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా

ఎమ్మెల్యే కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన వినాయక నవరాత్రి వేడుకల్లో ముస్లిం సోదరులు పాల్గొని మతసామరస్యాన్ని చాటారు. మొదటిరోజు నిర్వహించిన పూజా కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు మైనార్టీ నాయకులు పాల్గొని ఆచారాలు, పూజా విధానాలు వేరైనా దేవుడు అంతా ఒక్కటేనంటూ వినాయక నవరాత్రులను ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మైనారిటీ సోదరులు యూసుఫ్, సిద్దిక్, అల్లావుద్దీన్, నాయకులు వ్యాస్ గౌడ్, సత్యనారాయణ



యాదవ్, కిరణ్ యాదవ్, ప్రభాకర్, రాజు యాదవ్, కార్యాలయ సిబ్బంది బండ మల్లేష్, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో ఎస్ ఎస్ ఫ్యాక్టరీలో ఘనంగా వినాయక ప్రతిష్ఠాపన

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ...



నిర్మల్ సెప్టెంబర్ 14 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని లిముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ నివాసంలోని ఎస్ఎస్ ఫ్యాక్టరీలో విఘ్నేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ గణనాథుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గణపతికి వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినం ప్రజల జీవితాల్లో శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధిని తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఫ్యాక్టరీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సిద్ధి వినాయకుడి సన్నిధిలో జీఎంఆర్

ప్రత్యేక పూజలు..ప్రజలకు శుభాకాంక్షలు..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 14 (ప్రజా కలం) ప్రతినిధి

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలు వెల్లువెత్తాయి. ఇందులో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం ఉదయం దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు..

కొత్తపల్లి చెరువు అలుగు..

రాకపోకలకు ఇబ్బందులు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 14.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ చెరువు భారీ వర్షాలకు అలుగు పోస్తోంది. చెరువు పూర్తిగా నిండిపోవడంతో అలుగు



ద్వారా భారీగా నీరు బయటకు వచ్చి రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో గ్రామానికి రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో చెరువు నుంచి నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచించారు.



రేపల్లె దళిత కుటుంబానికి ఎమ్మెల్యే అండ

నిందితుల అరెస్టుకు వెంటనే చర్యలు..

-మాజీ ఉపసర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు రంజిత్ కుమార్

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం రేపల్లె గ్రామంలో ప్రేమ వివాహం చేసుకున్న దళిత యువకుడు రంగముణి ఇంటిని యువతి తరపు బంధువులు ట్రాక్టర్, గడ్డపారలతో ధ్వంసం చేసిన ఘటనపై జిల్లా మాజీ ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పాల్వాయి ఎస్. రంజిత్ కుమార్ స్పందించారు. సోమవారం రేపల్లె గ్రామానికి వెళ్లి బాధిత రంగముణి కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. రంగముణి ఇంటి ధ్వంసం ఘటన విషయం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పోలీసులతో మాట్లాడి నిందితుల అరెస్టుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పూర్తి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఈ ఘటనను పట్టించుకోలేదంటూ కొందరు చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎవరికి అన్యాయం జరిగినా, ఆపదలో ఉన్నా ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తున్నారని తెలిపారు. ధరూర్ మండలం ఇర్కిచేడు, రేవులపల్లి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు సంబంధించిన ఘటనల్లోనూ నిందితుల అరెస్టుకు చర్యలు తీసుకోవడంతో పాటు నూతన విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే సహకరించారని రంజిత్ కుమార్ తెలిపారు. దళితుల ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత రంగముణి బాబాయి ఆదాము, బిజ్వారం ఎస్. తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

గణపయ్య పూజలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు

గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 14 ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం చిన్న తాండ,పెద్దతండ గ్రామంలో నిర్వహించిన గణపయ్య పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం. నార్య నాయక్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణపయ్యను భక్తిశ్రద్ధలతో పూజించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎం. నార్య నాయక్ మాట్లాడుతూ గణపయ్య ఆశీస్సులతో ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గణపయ్యను కోరుకున్నట్లు తెలిపారు. గ్రామంలో ఐక్యత, అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు.



ప్రజా కలం
మంగళవారం, సెప్టెంబర్ 15, 2026

గిగ్ కార్మికులకు మెరుగైన సామాజిక భద్రత

ఉదయం మన ఇంటి తలుపు తట్టి ఆహారం అందించే డెలివరీ కార్మికుడి నుంచి, ఒక యాప్‌లో సేవను కోరగానే ఇంటి వద్దకు వచ్చి పని చేసే వ్యక్తి వరకు... మన రోజువారీ జీవితాన్ని సులభతరం చేస్తున్న లక్షలాది మంది గిగ్ కార్మికుల శ్రమ వెనుక ఎన్నో సవాళ్లు దాగి ఉన్నాయి. ఆర్డర్లు ఉన్నంతసేపే ఆదాయం, పనిచేసిన రోజుకే పారితోషికం, అనారోగ్యం లేదా ప్రమాదం ఎదురైతే ఆదాయానికి విరామం--- ఇలాంటి పరిస్థితుల మధ్య వారు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

సాంప్రదాయికంగా ఒక సంస్థలో శాశ్వత ఉద్యోగిగా చేరి, నిర్ణీత జీతం పొందే విధానానికి భిన్నంగా, నిర్దిష్ట పనులు లేదా స్వల్పకాలిక పనుల ఆధారంగా జీవనోపాధి పొందేవారిని గిగ్ కార్మికులుగా పరిగణిస్తారు. ఆన్‌లైన్ వేదికల ద్వారా పని పొందేవారు ప్లాట్‌ఫామ్ కార్మికులు. ఆహారం, కిరాణా, వస్తువుల పంపిణీ సిబ్బంది, క్యాబ్ డ్రైవర్లు, ఇంటి వద్ద వివిధ సేవలు అందించే వారు తదితరులు ఈ వేగంగా విస్తరిస్తున్న శ్రామిక వర్గంలోకి వస్తారు.

ఇది చిన్న వర్గం కాదు. నీతి ఆయోగ్ 2022 నివేదిక ప్రకారం, 2020--21లో దేశంలో గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సంఖ్య 77 లక్షలు. 2029--30 నాటికి ఈ సంఖ్య 2.35 కోట్లకు చేరుతుందని అంచనా. 2024--25 నాటికే గిగ్ కార్మికుల సంఖ్య కోటిని దాటే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అంటే దేశ ఆర్థిక వ్యవస్థలో ఈ వర్గం ప్రాధాన్యం వేగంగా పెరుగుతోంది.

అయితే గిగ్ ఆర్థిక వ్యవస్థ ఎంత వేగంగా విస్తరిస్తుందో, దానికి అనుగుణంగా కార్మికుల సామాజిక భద్రతా వ్యవస్థ కూడా బలోపేతం కావాలి. చాలామంది కార్మికులకు స్థిరమైన నెలవారీ ఆదాయం ఉండదు. ఆర్డర్ల సంఖ్య, పని గంటలు, ప్రోత్సాహకాలు, వేదికల నిర్ణయాలు వారి ఆదాయాన్ని ప్రభావితం చేస్తాయి. పెట్రోలు, వాహన నిర్వహణ, మొబైల్ డేటా వంటి పని సంబంధిత ఖర్చులను కూడా అనేక సందర్భాల్లో కార్మికులే భరించాల్సి వస్తోంది.

ప్రమాద బీమా, ఆరోగ్య రక్షణ, ప్రసూతి ప్రయోజనాలు, పెన్షన్, వృద్ధాప్య భద్రత వంటి అంశాలు ఈ నేపథ్యంలో అత్యంత కీలకంగా మారుతున్నాయి. అనారోగ్యం లేదా ప్రమాదం కారణంగా కొద్దిరోజులు పనిచేయలేకపోయినా ఆదాయం పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి వారి ఆర్థిక అస్థిరతను మరింత పెంచుతుంది.

మరో ముఖ్యమైన అంశం వారి ఉద్యోగ సంబంధం. ప్లాట్‌ఫామ్‌లు చాలాసార్లు కార్మికులను సంప్రదాయ ఉద్యోగి--యజమాని సంబంధంలో కాకుండా స్వతంత్ర భాగస్వాములుగా పరిగణిస్తాయి. దీంతో సాధారణ ఉద్యోగులకు అందే అనేక రక్షణలు వీరికి స్వయంచాలకంగా వర్తించని పరిస్థితి ఏర్పడుతోంది.

ఈ నేపథ్యంలో సామాజిక భద్రతా కోడ్--2020 ఒక కీలకమైన ముందడుగు. తొలిసారిగా గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు చట్టపరమైన గుర్తింపు లభించింది. ఈ కోడ్ 2025 నవంబర్ 21 నుంచి అమల్లోకి వచ్చింది. జీవన, వైకల్య రక్షణ, ప్రమాద బీమా, ఆరోగ్య, ప్రసూతి ప్రయోజనాలు, వృద్ధాప్య భద్రత వంటి సామాజిక భద్రతా పథకాలను రూపొందించేందుకు ఇందులో అవకాశం కల్పించారు. సామాజిక భద్రతా నిధి ఏర్పాటు, అగ్రిగేటర్ల భాగస్వామ్యానికి కూడా నిబంధనలు ఉన్నాయి.

అగ్రిగేటర్లు తమ వార్షిక టర్నోవర్‌లో 1--2 శాతం సామాజిక భద్రతా నిధికి అందించాల్సి ఉంటుంది. అయితే ఈ మొత్తానికి గిగ్ కార్మికులకు చెల్లించే మొత్తంలో 5 శాతం పరిమితి ఉంది. ఇది కార్మికుల సంక్షేమంలో భాగస్వామ్య బాధ్యతను అగ్రిగేటర్లపై ఉంచే ముఖ్యమైన విధానం.

అయితే చట్టపరమైన గుర్తింపు రావడం ఒక ముందడుగు మాత్రమే. ఆ హక్కులు ప్రతి కార్మికుడికి వాస్తవంగా అందేలా చూడటమే అసలు పరీక్ష.

2021లో ప్రారంభమైన ఈ--శ్రమ్ పోర్టల్ అసంఘటిత కార్మికుల జాతీయ డేటాబేస్‌గా పనిచేస్తోంది. గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులు కూడా ఇందులో నమోదు చేసుకోవచ్చు. 2024 డిసెంబర్‌లో అగ్రిగేటర్ల కోసం ప్రత్యేక వ్యవస్థను ప్రారంభించారు. 2026 జనవరి నాటికి 12 ప్రధాన అగ్రిగేటర్లు ఈ వ్యవస్థలో చేరినట్లు కేంద్రం తెలిపింది.

అయితే నమోదు విషయంలో ఇంకా భారీ అంతరం ఉంది. 2025 డిసెంబర్ 1 నాటికి ఈ--శ్రమ్‌లో నమోదైన ప్లాట్‌ఫామ్ కార్మికులు 5.12 లక్షలు మాత్రమే. అదే సమయంలో నీతి ఆయోగ్ అంచనాలు దేశవ్యాప్తంగా గిగ్ కార్మికుల సంఖ్య కోట్లలో ఉండవచ్చని సూచిస్తున్నాయి. నిర్వచనాలు, గణన పద్ధతులు వేర్వేరుగా ఉన్నందున నమోదైన వారి శాతాన్ని నేరుగా నిర్ధారించడం సాధ్యం కాకపోయినా, వాస్తవ శ్రామిక బలంతో పోలిస్తే నమోదు సంఖ్య చాలా తక్కువగా ఉందనే విషయం మాత్రం స్పష్టమవుతోంది.

కాబట్టి ఇప్పుడు ప్రభుత్వాలు, అగ్రిగేటర్లు, కార్మిక సంఘాలు సమన్వయంతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చింది. ఈ--శ్రమ్ నమోదు విస్తరించాలి. ప్రతి గిగ్ కార్మికుడికి గుర్తింపు, ప్రమాద సమయంలో తక్షణ ఆర్థిక రక్షణ, ఆరోగ్య బీమా, వృద్ధాప్య భద్రత, ప్రసూతి ప్రయోజనాలు, పారదర్శక పారితోషిక విధానం, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అందుబాటులోకి రావాలి. ముఖ్యంగా అల్గారిథమ్ ఆధారిత పనుల కేటాయింపు, ప్రోత్సాహకాలు, ఖాతాల నిలిపివేత వంటి అంశాల్లో పారదర్శకత పెరగాలి.

డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న కార్మికుడిని కేవలం ఒక వినియోగదారు ఖాతాగా చూడకూడదు. అతను ఒక కార్మికుడు. అతనికి హక్కులు ఉన్నాయి. భద్రత కావాలి. గౌరవప్రదమైన జీవితం కావాలి. యాప్‌లో ఆర్డర్ ఒక్క క్లిక్‌తో వస్తుంది. ఆ ఆర్డర్‌ను మన గుమ్మం వరకు తీసుకొచ్చే కార్మికుడి భద్రత కూడా అంతే సులభంగా, వేగంగా అందే వ్యవస్థను నిర్మించాలి. గిగ్ ఆర్థిక వ్యవస్థ భారత భవిష్యత్తుకు బలమైతే, గిగ్ కార్మికుడి సామాజిక భద్రత ఆ భవిష్యత్తుకు పునాది కావాలి. కార్మికుడి సంక్షేమంతో కలిసిన డిజిటల్ అభివృద్ధే నిజమైన సమగ్ర ప్రగతి.



వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,

ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

నిర్మల్ సెప్టెంబర్ 14 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, స్వయంగా పాల్గొని వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డా. జి. జానకి షర్మిల, ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసింది.

"మట్టి గణపతిని పూజిద్దాం -- పర్యావరణాన్ని రక్షించుకుందాం" అనే సందేశంతో ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని పోలీస్ శాఖ సూచించింది. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ కోరారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. గణేష్ మండపాలు, ఊరేగింపు మార్గాలు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఉత్సవాలకు వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని బందోబస్తు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, తో పాటు భైంసా ఎ ఎస్పి సాయి కిరణ్, నిర్మల్ డి.ఎస్.పి శ్రీనివాస్, సీఐలు కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, సమ్మయ్య, సత్యనారాయణ, ఆర్ ఐలు రాంనిరంజన్, శేఖర్, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భోసిలో కొలువుదీరిన శ్రీ వరసిద్ధికర వినాయకుడు

విశేషంగా పూజలందుకుంటున్న గణనాథుడు



తానూర్, సెప్టెంబర్ 14 (ప్రజా కలం): నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో 64వ 'కర్ర వినాయకుడి' వార్షిక వినాయక చవితి ఉత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో సోమవారం అత్యంత వేడుకగా ప్రారంభమయ్యాయి. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన ఈ గణనాథుడిని దర్శించుకునేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

ఈ ఉత్సవాల ప్రత్యేకతలు:

ఒకే ఊరు -- ఒకే గణపతి: గ్రామంలో ఎక్కడా వేరే విగ్రహాలు పెట్టకుండా, ఊరంతా కలిసి ఒక్కటే వినాయకుడిని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించడం భోసి గ్రామం యొక్క అరుదైన సంప్రదాయం.

-64 ఏళ్ల ఐకమత్యం..

1963లో ప్రారంభమైన ఈ వినూత్న ఆచారం ఆరు దశాబ్దాలుగా గ్రామస్తుల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తూ నేటికీ విజయవంతంగా కొనసాగుతోంది.

-చందాలు లేకుండా స్వచ్ఛందంగా...

ఎవరి వద్ద రూపాయి కూడా విరాళం సేకరించకుండా, కేవలం గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే ఈ వేడుకలను అత్యంత శ్రద్ధాభక్తులతో జరుపుకుంటారు.

-భక్తులకు వసతులు -- నిత్య అన్నదానం...

11 రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక భజనలతో పాటు విచ్చేసే భక్తులందరికీ నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

-విశిష్టమైన నిమజ్జనం..

11వ రోజు శోభాయాత్ర

అనంతరం విగ్రహానికి నీళ్లు చల్లి ప్రత్యేక పూజలు పూర్తి చేస్తారు. అనంతరం ఉత్సవ మూర్తిని ఆలయంలో సురక్షితంగా భద్రపరిచి, పూజించిన విగ్రహాన్ని సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేస్తారు.



మినీ కనక దుర్గా యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, సెప్టెంబర్ 14

ఎటపాక మండలం గుండాల కాలనీ మినీ కనక దుర్గా యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మినీ యూత్ కమిటీ సభ్యులు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మినీ కనక దుర్గా యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణపతి స్వామివారిని దర్శించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో వ్యాపారులు, ప్రజలందరూ అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మాటెగాంలో ఘనంగా కోరడి గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

నిర్మల్ సెప్టెంబర్ 14 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భైంసా మండలంలోని మాటెగాం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన కోరడి గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై గణనాథుని దర్శించుకున్నారు. అనంతరం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామివారిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలు విజయవంతంగా సాగాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పండుగ పూట విషాదం..

కూసుమంచిలో ట్రాక్టర్--బైక్ ఢీ.. ఒకరు మృతి

పాలేరు సెప్టెంబర్ 14(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని సోమవారం ఓల్డ్ పోస్ట్ ఆఫీస్



సమీపంలో మధ్యాహ్నం ట్రాక్టర్ బైక్ ను ఢీకొన్న ఘటనలో పోచారం గ్రామానికి చెందిన చట్టు శ్రీను మృతి చెందాడు. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీను చిన్న కూతురికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాద సమాచారం అందుకున్న కూసుమంచి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతుడు శ్రీనుకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. శ్రీను మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

గుండాల కాలనీ లో ఘనంగా గణపతి యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, సెప్టెంబర్ 14లి:

వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో గణనాథుడి ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక శోభ నడుమ ఘనంగా జరిగింది. గ్రామంలో దశాబ్దాలుగా ప్రత్యేక గుర్తింపు కలిగిన 'గణపతి కమిటీ' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజా



కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దాతలు, భక్తులు దంపతులు వినాయక విగ్రహాన్ని కమిటీకి విరాళంగా అందజేశారు. దాతల ఔదార్యాన్ని గ్రామస్తులు, కమిటీ నిర్వాహకులు అభినందించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గణపతి యూత్ కమిటీ సభ్యులు,గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆల్లపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా వినాయక చవితి వేడుకలు

కొమ్ముగూడెంలో ప్రత్యేక పూజలు.. నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ వాసం సుస్మిత

ఆల్లపల్లి,సెప్టెంబర్ 14,(ప్రజాకలం)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కొమ్ముగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆల్లపల్లి గ్రామ సర్పంచ్



వాసం సుస్మిత వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవ మండపాలను సందర్శించి, నిర్వాహకులకు, భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా మండపాల్లో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.సర్పంచ్ వాసం సుస్మిత మాట్లాడుతూ.. గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఏ శుభకార్యం ప్రారంభించినా ముందుగా వినాయకుడిని పూజించడం మన సంప్రదాయమన్నారు. గణపతి అనుగ్రహంతో సకల విఘ్నాలు తొలగిపోయి ప్రజలందరూఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, యూత్ మండల అధ్యక్షుడు శ్రీనాథ్, కోడెం సత్యం, గౌరబోయిన సాంబయ్య, చరణ్, పాయం లక్ష్మయ్య, సతీష్, అశోక్, జగదీష్, కోర్సా గణేష్, జోగా వసంతరావు, గొగ్గేల సాయి, కొమరం సాత్విక్, సుశాంత్, బూరగడ్డ నవీన్, తెలగాని రాము, బత్తిని శ్రీధర్, రాకేష్, రాజేష్, అర్రెం రవి, లక్ష్మయ్య, కొమరం రాంబాబు తదితరులు పాల్గొన్నారు. మహిళల్లో వాసం సుశీల, సింధు, గౌరబోయిన కృష్ణవేణి, మోకాళ్ల సుజాత, కోర్సా రమ్య, పాయం సంధ్యారాణి, రేవతి, కన్నమ్మ, వినోద, జోగ నాగమణి, కొమరం లక్ష్మీదేవి, మేడ ఉమా, రాజేశ్వరి, బొల్లం భద్రమ్మ, బత్తిని శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ..!

- మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక ప్రణాళికలు
- విమర్శలకు తావు లేకుండా అత్యవసర సేవలు
- వైద్యాధికారుల సూచనలు తప్పక పాటించాలి
- ఆహారపు అలవాట్లపై అవగాహన తప్పనిసరి
- ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు



ఎటపాక సెప్టెంబర్ 14
ప్రజాకలం ప్రతినిధి:

ఆదివాసీల ఆరోగ్యం , సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని , ఆదివాసీ లకు మరింత శక్తి చేకూర్చేందుకు చర్యలు చేపడుతోందని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు సోమవా రం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతృత్వంలో ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు మెరుగైన వైద్యం , సంక్షేమం అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారని తెలిపారు. మారుమూల ఆదివాసీ గూడేలకు వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సర్వీసులు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలను చేరువ చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని పిలుపునిచ్చారని , మలేరి యా , టైఫాయిడ్ ఇతర జ్వరాల విషయంలో మారుమూల గిరిజన ప్రాంతాల్లో తీవ్ర సమస్యగా పరిగణించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేసిన క్రమంలో వైద్యాధికారులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి విమర్శలకు తావు లేకుండా అత్యవసర సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో సోమవారం నాడు ఆదివాసీ ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నట్టు సమాచారం అందడంతో గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ శ్రీదేవి వెంటనే స్పందించి హుటా హుటిన వైద్య సిబ్బందిని గొల్లగుప్ప గ్రామానికి పంపగా వారు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో 8మంది జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుసుకొ ని మలేరియా పరీక్షలు (రాపిడ్ డయాగ్నస్టిక్ టెస్ట్) నిర్వహించగా నెగిటివ్ రిపోర్ట్ రావడం జరిగిందన్నారు. అయినా సరే డాక్టర్ శ్రీదేవి భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్.రాజశేఖర్ తో మాట్లాడి జ్వరంతో బాధపడుతున్న వారిని వైద్య సహాయం నిమిత్తం 108 అంబులెన్స్ లో తరలించినట్లు తెలిపారు.

వినాయక చవితి పండుగ రోజు కూడా తమ విధుల పట్ల అంకిత భావంతో పనిచేసిన డాక్టర్ శ్రీదేవిని , గొల్లగుప్ప గ్రామానికి 6 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అత్యవసర సేవలు అందించిన వైద్య సిబ్బందిని , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీలోని మారు మూల గ్రామాల్లో అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం చంద్రబాబు , ఆరోగ్య శాఖామంత్రి కూటమి నాయకులను సైతం ఎప్పటిక ప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా స్థానిక ప్రజా ప్రతినిధులు , ఆయా రాజకీయ పార్టీల నాయకులు , ఆదివాసి సంఘాల నాయకులు సహృదయంతో ఆలోచన చేసి మారు మూల ప్రాంతాల్లో ఉన్న ఆదివాసీలు తమ ఆరోగ్యం , ఆహారపు అలవాట్ల పట్ల వైద్యాధికారుల సూచనలు తప్పక పాటించేలా అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేయాలని , వారు తమ ఆరోగ్యం కాపాడుకునేలా అందరూ సహకరించాలని వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పత్రికా ముఖంగా కోరారు.

తల్లాడలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు..

ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పెద్దలు..

తల్లాడ సెప్టెంబర్ 14 (ప్రజా కలం న్యూస్):

వినాయక చవితి పర్వదిన వేడుకలను సోమవారం తల్లాడ పట్టణంలో



రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మునుకూరి అప్పిరెడ్డి దాతగా అందించిన గణేశుని విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలి రోజు దగ్గుల రాజశేఖర్ రెడ్డి, భరత్ రెడ్డి దంపతులు పీఠలపై కూర్చొని పూజలు చేశారు. అనంతరం రెడ్డి సంఘం నిర్వాహకులు లంబోదరుడికి పూజలు కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వీడిసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల నర్సిరెడ్డి, రేగళ్ల పుల్లారెడ్డి, నరాల వెంకటేశ్వర్ రెడ్డి, భద్రారెడ్డి, కోటేరు వెంకటరెడ్డి, కోడూరు నాగేశ్వరరావు పాల్గొని పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బీ ఎల్ ఏ ఇంచార్జ్ రాయల రాము విగ్రహం వద్ద వినాయకునికి పూజలు చేశారు.

అన్నారంగూడెంలో వైభవంగా షర్మిల-నవీన్‌ల నిశ్చితార్థం

హాజరై శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

కార్యక్రమంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కె.వి.

తల్లాడ సెప్టెంబర్ 14,ప్రజా కలం న్యూస్

మండల పరిధిలోని అన్నారుగూడెంలో షర్మిల నవీన్‌ల నిశ్చితార్థ వేడుక సోమవారం స్థానిక పాస్టర్ మేకల సుధాకర్ ప్రార్థనలతో ఘనంగా,కన్నుల పండుగగా జరిగింది. బంధుమిత్రులు,గ్రామ ప్రముఖుల సందడి మధ్య అత్యంత వైభవంగా ఈ శుభకార్యాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు నూతన వధూవరులపై అక్షింతలు వేసి దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు గొడ్ల సీతారాములు, ఇనుపనూరి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు, బంధువులు,స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాబోయే దంపతులకు ఆశీస్సులు అందజేశారు.



మట్టి గణపతినే మహాగణపతిగా భావించి పూజించాలి

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులనే పూజించాలి

జ్ఞానవికాస భారతి వ్యవస్థాపక అధ్యక్షులు గన్నోజు మధుసూదన బ్రహ్మచారీ పిలుపు



నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 14 (ప్రజాకలం): పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్ఠించి పూజించాలని జ్ఞానవికాస భారతి వ్యవస్థాపక అధ్యక్షులు గన్నోజు మధుసూదన బ్రహ్మచారీ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని రాంనగర్ అసోసియేషన్ వద్ద జ్ఞానవికాస భారతి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ఉచిత వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు గన్నోజు మధుసూదన బ్రహ్మచారీ మాట్లాడుతూ మట్టి గణపతినే మహాగణపతిగా భావించి భక్తిశ్రద్ధలతో పూజించాలని సూచించారు. రసాయనాలతో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని అందువల్ల పర్యావరణహితమైన మట్టి వినాయకులను వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.
జ్ఞానవికాస భారతి ఆధ్వర్యంలో సప్త నదుల నుంచి సేకరించిన పవిత్ర గంగా జలాలతో ఈ నెల 17న కలశాల ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అదే పవిత్ర జలాలతో మట్టి గణపతుల నిమజ్జనం నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ వినూత్న నిమజ్జన విధానం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు నిమజ్జనం అనంతరం లభించే మట్టిని పూల కుండీలు, తులసి కోటలు, పెరట్లోని పూల మొక్కలు, ఓపెన్ ప్లాట్లు, పొలాల్లో వినియోగించుకోవచ్చని వివరించారు. దీనివల్ల మట్టిని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. కార్యక్రమానికి 10వ వార్డు కౌన్సిలర్ జయప్రకాష్ నారాయణ చారి అధ్యక్షత వహించారు. జ్ఞానవికాస భారతి ప్రవేశపెట్టిన వినూత్న గణపతి నిమజ్జన విధానం అభినందనీయమని ఆయన అన్నారు అనంతరం మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జ్ఞాన వికాస భారతి సాంస్కృతి శాఖ ప్రతినిధులు సంజీవ్ గౌడ్, కె.బాలస్వామి, సుధారాణి, ప్రణీత్, శ్రీకాంత్, వివి శెట్టి, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

అన్నారుగూడెంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు..

-పీటలపై కూర్చున్న వార్డు మెంబర్ పొన్నం పద్మావతి, కృష్ణయ్య దంపతులు..

తల్లాడ సెప్టెంబర్ 14 ప్రజా కలం న్యూస్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మగూడెంలోని రామాలయం వద్ద గణేశునికి గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలిరోజు పీటలపై గ్రామ 12వ వార్డు మెంబర్ పొన్నం పద్మావతి, కృష్ణయ్య దంపతులు కూర్చున్నారు. అనంతరం తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, గ్రామ ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), ఆలయ కమిటీ చైర్మన్ దుగ్గినేని సత్యమయ్య, ప్రముఖ వ్యాపారవేత్త దొబ్బల శ్రీను పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు దుగ్గినేని వెంకటయ్య, ఆపతి వెంకట రామారావు, పొన్నం వెంకటేశ్వరరావు, గుమ్మా నరేష్, గుమ్మా రామకృష్ణ, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణేశునికి పూజలు చేశారు.



మాంకాలమ్మ మిట్టలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 14 ప్రజాకలం (ప్రతినిధి): మాంకాలమ్మ మిట్టలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం ఎల్లగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధం పర్వతాలు మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలోని సర్వే నంబర్లు 22, 27లో మాంకాలమ్మ మిట్ట వద్ద ఉన్న 14 ఎకరాల 36 గుంటల భూమిని సుమారు 20 ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇంతకాలం గడిచినా ఇళ్ల స్థలాల పంపిణీ జరగకపోవడం విచారకరమన్నారు. ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు. స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. 2023లో సీపీఎం ఆధ్వర్యంలో మాంకాలమ్మ మిట్ట భూమిలో గుడిసెలు వేసి ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేశామని గుర్తుచేశారు. అనంతరం పెంట్లవెల్లి నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేశామని జిల్లా కలెక్టర్‌కు కూడా పలుమార్లు వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. అనేకసార్లు ధర్నాలు, నిరసనలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.

తక్షణమే మాంకాలమ్మ మిట్టలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేయకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వర్ధం పర్వతాలు హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న పాలకులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం వారోత్సవాలు జయప్రదం చేయాలి కోరారు ఈ కార్యక్రమం లో మండలం కార్యదర్శి హన్మంతు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు మండల నాయకులు శ్రీనివాసులు తిమ్మ స్వామి గోపాలు కేశవ గౌడ్ టి లక్ష్మన్న రాము అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మెదక్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

మార్మోగుతున్న గణపతి నామస్మరణ



మెదక్ సెప్టెంబర్ 14(ప్రజాకలం ప్రతినిధి)

మెదక్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేసి భక్తులు గణనాథుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులు పెద్ద సంఖ్యలో మండపాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజలు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో యువజన సంఘాలు, ఉత్సవ కమిటీలు ఆధ్వర్యంలో మండపాలను ఆకర్షణీయంగా అలంకరించారు. భక్తి గీతాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు గణపతిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ఉత్సవ కమిటీలు, స్థానిక అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసుకున్నారు. మండపాల వద్ద భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర అంశాలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. గణేష్ ఉత్సవాలు సామరస్యంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ప్రశాంతంగా పూర్తి చేయాలని నిర్వాహకులు, భక్తులకు సూచిస్తున్నారు.జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందడి నెలకొంది.

బంతి సాగు.. బలే బాగు...

- పూల సాగుతో రైతుకు కొత్త బాట.. తక్కువ

-పెట్టుబడి--తక్కువ కాలంలో మంచి ఆదాయం

-ఏడేళ్లుగా ప్రత్యామ్నాయ పంటలతో ప్రయోగాలు చేస్తున్న తానూర్ రైతు మౌలా ఖాన్



తానూర్, సెప్టెంబర్ 14 (ప్రజా కలం)

పంటల సాగులో మార్పు తీసుకొస్తే ఆదాయంలోనూ మార్పు వస్తుంది. సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకుంటే తక్కువ సమయంలోనే మంచి ఆదాయం పొందవచ్చని తానూర్ మండల కేంద్రానికి చెందిన రైతు మౌలా ఖాన్ నిరూపిస్తున్నారు. ఏఎంసీ డైరెక్టర్‌గా కొనసాగుతున్న ఆయన గత ఏడేళ్లుగా సంప్రదాయ పంటలకు భిన్నంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారిస్తూ వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు.

2.5 ఎకరాల్లో పూల పరిమళం...

ప్రస్తుతం మౌలా ఖాన్ తన 2.5 ఎకరాల వ్యవసాయ భూమిలో బంతి పూల సాగు చేపట్టారు. పచ్చని పొలంలో పసుపు, నారింజ రంగుల్లో విరబూస్తున్న బంతి పూలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పంట ఎదుగుదల, పూత రావడం రైతులో కొత్త ఆశలు నింపుతున్నాయి.

తక్కువ కాలం.. మంచి ఆదాయం...

బంతి పంటకు ప్రత్యేకత దాని తక్కువ పంట కాలమేనని మౌలా ఖాన్ చెబుతున్నారు. సాధారణంగా 60 నుంచి 80 రోజుల్లో పూత, కాతకు వచ్చే ఈ పంట ద్వారా త్వరగా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. గత ఏడాది ఎకరా విస్తీర్ణంలో బంతి సాగు చేయగా సుమారు రూ. 2.50 లక్షల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.

మార్కెట్‌లో మంచి డిమాండ్...

పండుగలు, శుభకార్యాలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల సమయంలో బంతి పూలకు డిమాండ్ పెరుగుతుందని రైతు తెలిపారు. మార్కెట్ పరిస్థితులను బట్టి కిలోకు రూ. 80 నుంచి రూ. 100 వరకు ధర లభించిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. దీంతో పంట చేతికొచ్చిన సమయంలో మంచి ధర లభిస్తే రైతుకు గణనీయమైన ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు.

రైతులకు ఓ ప్రత్యామ్నాయ బాట...

పెట్టుబడి తక్కువగా ఉండటం, తక్కువ కాలంలో దిగుబడి రావడం, మార్కెట్‌లో నిరంతరం డిమాండ్ ఉండటం వంటి అంశాలు బంతి సాగుకు కలిసొస్తాయని మౌలా ఖాన్ పేర్కొన్నారు. ఒకే రకమైన పంటలపై ఆధారపడకుండా రైతులు తమ భూమి, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్‌ను బట్టి ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. పంట మారితే ఆదాయం మారొచ్చు.. సాగులో ప్రయోగం చేస్తే రైతు భవిష్యత్తు మారొచ్చు అన్నట్టుగా మౌలా ఖాన్ చేపట్టిన బంతి సాగు తానూర్ ప్రాంత రైతులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

శివాలయం సెంటర్‌లో 40

అడుగుల మట్టి వినాయక విగ్రహం

-ఘనంగా వినాయక చవితి వేడుకలు

తండోపతండాలుగా తరలివస్తున్న భక్తులు.

ఖమ్మం సెప్టెంబర్ 14(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని శివాలయం సెంటర్ బ్రాహ్మణ బజార్ లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ శివాలయ సెంటర్ ప్రకృతి సిద్ధ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోనే అతి పెద్దదైన 40 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ ఉత్సవాలను మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో వేడుకలు జరిపారు.

ఈ సందర్భంగా సాయి ప్రసన్న మాట్లాడుతూ.. 1994 సంవత్సరం నుంచి 2026 వరకు ప్రతి సంవత్సరం ప్రకృతి సిద్ధమైన మట్టితో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తూ వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం తమ కమిటీ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ప్రతి సంవత్సరం వినూత్నంగా, భారీ ఆకారంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది ఏర్పాటు చేసిన 40 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం ఖమ్మం నగరంలోనే అతిపెద్ద వినాయక విగ్రహంగా నిలిచిందని అన్నారు. భారీ గణపతి విగ్రహాన్ని దర్శించుకునేందుకు ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయం సెంటర్‌కు తరలివస్తున్నారని తెలిపారు. కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గణపతి ఆశీస్సులు పొందుతున్నారని చెప్పారు.

వినాయక ఉత్సవాల సందర్భంగా శివాలయం సెంటర్ పరిసర ప్రాంతం భక్తులతో సందడిగా మారింది. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. గణనాథుడి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

"ప్రకృతి సిద్ధమైన మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పూజించడం ద్వారా భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని నిర్వాహకులు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు భక్తులు, ప్రజలు సహకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.



రైతు కరెంట్ కష్టాలకు చెక్

తుమ్మలచెరువులో నూతన సబ్‌స్టేషన్ ప్రారంభం



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా కలం):

గట్టు మండలం తుమ్మలచెరువు గ్రామం ఓలో రూ. 380.60 లక్షల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. నియోజకవర్గంలో అవసరమైన ప్రాంతాల్లో కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు. గట్టు మండలం రాయపురం గ్రామంలో 132/33 కేవీ హై లెవల్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించామని, త్వరలో భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. దీంతో పరిసర ప్రాంతాల రైతులకు విద్యుత్ సమస్యలు మరింత తగ్గుతాయని పేర్కొన్నారు. గద్వాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గట్టు మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యుత్, నీటి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, విద్యుత్ శాఖ అధికారులు, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ రాజు, డీసీసీ కార్యదర్శి రామాంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లోకి చొరబడి దాడి చేయడం దుర్మార్గమైన చర్య: కేటీఆర్

హైదరాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజాకలం ప్రతినిధి)

రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో రౌడీలు, గూండాల రాజ్యం నడుస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన పీఆర్వో మహేశ్, పీఏ మహేందర్ రెడ్డిలపై పోలీస్ స్టేషన్‌లో జరిగిన దాడిపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఉదయం విచారణ కోసం రమ్మని నోటీసుల్లో పేర్కొన్న పోలీసులు రాత్రి సమయం దాకా ఎందుకు విచారణ చేయలేదు. ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేసి.. నా పీర్వో, పీఏలపై మూకుమ్మడి దాడికి పాల్పడాలని కుట్ర పన్నారు. లేకపోతే, నగరం నడిబొడ్డున ఉన్న సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏకంగా 15 మంది రౌడీలు చొరబడి విచారణకు హాజరయిన వారిపై దాడి చేయడమేంటీ? ఇది అత్యంత దుర్మార్గమైన చర్య. అసలు వాళ్లు రౌడీలేనా..? లేదా ఇది కాంగ్రెస్ గూండాల పనా..? లేకపోతే పోలీసులకే ముసుగులు వేసి ఈ కుట్ర పన్ని వారిపై దాడి చేయించారా..? ఈ దాడికి రాష్ట్ర హోం శాఖామంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలి. వెంటనే ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలి' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

తదుపరి ఆదేశాలు వచ్చేవరకూ పీఆర్వో, పీఏలపై ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినా.. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాజకీయ కక్షతో కేసుపెట్టి.. విచారణ చేయాలని స్టేషన్‌కు పిలిపించుని.. ఖాకీల సమక్షంలో ఈ దాడి చేయించడం వెనక ముమ్మాటికీ ముఖ్యమంత్రి హస్తం ఉందని ఆయన ఆరోపించారు.

పోలీస్ స్టేషన్ లోపల, వెలుపల ఉన్న అన్ని సీసీటీవీ ఫుటేజీలను వెంటనే భద్రపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అరాచక పర్వానికి పాల్పడిన ప్రతి ఒక్క కాంగ్రెస్ గుండాను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని, లేకుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ కుర్చునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.



ముసుగు ధరించిన గుండాల దాడిలో గాయపడ్డ పీఆర్వో మహేష్, పీఏ మహేందర్ రెడ్డికి వెంటనే రక్షణ కల్పించి వారికి మెరుగైన చికిత్స అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాగా.. అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ నేతలు నిరసన ప్రదర్శనలు చేసిన నేపథ్యంలో ఘర్షణలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నిరసన సమయంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణల నేపథ్యంలో కేటీఆర్ పీఆర్వో, పీఏలను విచారణకు రావాల్సిందిగా పోలీసులు నోటీసులు పంపారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com